

గురుకుల విద్యార్థినికి టీఎస్ఎంఎఫ్ సి చైర్మన్ అభినందనలు

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఒకేషనల్ జూనియర్ కళాశాల బాలురు -3కు చెందిన విద్యార్థి సబావత్ అజయ్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఎస్ గ్రూప్ లో 1000 మార్కులకుగాను 981 మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా శనివారం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ గురుకుల ఒకేషనల్ కళాశాలను సందర్శించి విద్యార్థి అజయ్ ను అభినందించి సన్మానించారు. చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీల విద్యార్థి కోసం మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మైనార్టీ గురుకులాల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ ఖాజా బాహుద్దీన్, విజిలెన్స్ ఆఫీసర్లు జమీర్ ఖాన్, మహమూద్, అలంఖాన్, కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ అబ్దుల్ సమీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- మిడ్జిల్



ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి సహకారంతో వాడియాల్ గ్రామానికి చెందిన గడ్డల లక్ష్మమ్మ కు రూ. 45 వేలు మంజూరు అయ్యాయి. ఈ చెక్కును ఎంపీపీ సుదర్శన్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌లు మంగమ్మ శ్రీను వాసులు, రాధిక వెంకట్ రెడ్డి టీఆర్ఎస్ నాయకులు ఎల్లయ్య యాదవ్,వెంకటయ్య, సుకుమార్, నర్సింహ,బిక్షపతి,మల్లయ్య తదతరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌కు బాట పాలెం డిగ్రీ కళాశాల

- అతిరథులను అందించిన కళాశాల పాలెం
- శ్రీ వెంకటేశ్వర సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల పాలెం
- విద్యార్థుల భవిష్యత్తు బాటకు మార్గం

వివిధ కళాశాలలో, పాఠశాలలో అధ్యాపకులుగా, ఉపాధ్యాయులుగా,లెక్చరర్స్ గా, సైంటిస్టులుగా, కవులు, రచయితలు, జర్నలిస్టులు, రాజకీయవేత్తలుగా మొదలైన పలు ఉన్నత స్థానాల్లో స్థిరపడడం జరిగింది. ఈ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఒక ఉజ్వలమైన భవిష్యత్తు అందించింది. నేటికీ అందిస్తూనే ఉంది. ఇరు రాష్ట్రాలలో పేరు ప్రఖ్యాతులు గడించిన విద్యాసంస్థగా గుర్తింపు ఉంది. నాగర్ కర్నూల్ జిల్లాలో న్యాక్ లో బి.ప్లస్ గ్రేడును సాధించి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే మూడవ స్థానంలోను, నాగర్ కర్నూల్ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన ఏకైక కళాశాల.



నవతెలంగాణ- బిజినేపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో 1963లో పాలెం విద్యాప్రధాత స్వర్గీయ తోట పల్లి సుబ్రహ్మణ్యం ఆరు దశాబ్దాల క్రిందట స్థాపిం చారు. శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళా శాలలో చదువుకున్న వేల మంది విద్యార్థులు విశ్వవిద్యాల యాల్లో ఆచార్యులుగా, వివిధ కళాశాలలో, పాఠశాలలో అధ్యాపకులుగా, ఉపాధ్యాయులుగా,లెక్చరర్స్ గా, సైంటిస్టు లుగా, కవులు, రచయితలు, జర్నలిస్టులు, రాజకీయ వేత్త లుగా మొదలైన పలు ఉన్నత స్థానాల్లో స్థిరపడడం జరిగింది. ఈ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఒక ఉజ్వల మైన భవిష్యత్తు అందించింది. నేటికీ అందిస్తూనే ఉంది. ఇరు రాష్ట్రాలలో పేరు ప్రఖ్యాతులు గడించిన విద్యాసంస్థగా గుర్తింపు ఉంది. నాగర్ కర్నూల్ జిల్లాలో న్యాక్ లో బి.ప్లస్ గ్రేడును సాధించి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే మూడవ స్థానంలోను, నాగర్ కర్నూల్ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన ఏకైక కళాశాల. ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్లు కలిగి టిఎస్ కెసి ,కంప్యూటర్ విజ్ఞుల చేత విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో పాటు సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి చేస్తున్న విద్యాసంస్థ.పీజీ,బీఈడీ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శిక్షణ తరగతులను నిర్వహించి పేరు గాంచిన కేంద్రం. రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాలలో అత్యుత్తమ ర్యాంకులను సాధింప చేస్తున్న కళాశాల.అదేవిధంగా జిల్లా రాష్ట్ర స్థాయిలలో నిర్వహించే యువతరంగం, జిజ్ఞాస మొదలైన కార్యక్ర మాలల్లో విద్యార్థులను భాగస్వాములను చేసి అవార్డులను పురస్కారాలను కైవసం చేయిస్తున్న కళాశాలగా గుర్తింపు ఉన్నది. కళాశాలలో డబ్ల్యూ ఈ సి, ఆర్ ఆర్ సి, కెరీర్ గైడెన్స్, జాబ్ డ్రైవ్స్ మరియు ప్లేస్ మెంట్ అందిస్తూ విద్యార్థుల లక్ష్యాలను నెరవేరుస్తున్న కళాశాల.ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలతో పాటు వంద శాతం ఫలితాలు సాధిస్తున్న ఏకైక కళాశాల.

కళాశాల ప్రత్యేకతలు

విశాలమైన తరగతి గదులు నెట్, సెట్, పీహెచ్ డీ, విద్యార్హతలతో పాటు బోధనా అనుభవం కలిగిన అధ్యాపక బృందం,దాదాపు 30 వేలకు పైగా పుస్తకాలను కలిగిన అత్యాధునిక గ్రంథాలయం, విశాలమైన సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్ లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం తరపున ఆయా సెమిస్టర్ ఉత్తమ ఫలితాలను కనబరిచిన విద్యార్థులకు డబ్బు రూపేన బహుమతులు (ప్రైజ్ మణి)ఇవ్వడం జరుగుతుంది. స్పోకెన్ ఇంగ్లీష్, సంస్కృతం తరగతుల నిర్వహణ, తెలంగాణ రాష్ట్రము అందిస్తున్న స్కాలర్‌షిప్, హాస్టల్ వసతి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ సాంకేతిక పరికరాలతో పాటు డిజిటల్ విద్యాబోధన జరుగుతున్నది. ప్రతి క్లాస్ రూముకు ఒక ప్రాజెక్టర్ వున్నది.వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యక్షంగా సాంకేతిక పరికరాలతో పాటు డిజిటల్ విద్యా, టిఎస్‌కేసి, కంప్యూటర్ మెంటర్స్ చేత విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, సాఫ్ట్ స్కిల్స్ నిర్వహణ, విద్యార్థులకు శారీరక వ్యాయామ కేంద్రం సుశాలమైన ఆటస్థలం వున్న ఏకైక కళాశాల పాలెం విద్యా సంస్థ.ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని ఇరు ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. విద్యారాణి కోరారు.

పోస్ట్ గ్రాడ్యుయేట్ సైన్స్ కళాశాలను ఏర్పాటు చేయాలి



శ్రీ వెంకటేశ్వర సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల పాలెంలో నేను ఇంటర్ డిగ్రీ చదువులు చదువుకోవడం జరిగింది. ఈ కళాశాల పేద విద్యార్థులకు మరియు దూర ప్రాంత నుండి వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలను అందించిన కళాశాల పాలెం. నేను ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్ సైన్స్ టీచర్ గా ప్రభుత్వ పాఠశాలలో బోధనను అందిస్తున్నాను. నా ఎదుగుదలకు ఆనాటి మా కళాశాల అధ్యాపకుల ప్రోత్సాహంతోనే నేను నేడు ఈ స్థాయిలో ఉంటున్నాను.ఈ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు మాథ్స్ సైన్స్ సోసియాలజీ బాటని బయోలాజికల్ మొదలగు కోర్సులు ఉంటే విద్యార్థుల జీవన ఉపాధి అవకాశాలుకు ఉపయోగపడతాయి.

పూర్వ విద్యార్థి
కే సుమన్ మహారాజ్ సైన్స్ టీచర్.
M.Sc(phy),M.Sc(maths),M.Sc(Psy), M.A(phil),M.Ed



ఉన్నత స్థాయిలో స్థిరపడ్డాను



ఈకళాశాలలో ఎంతో మంది పేద విద్యా ర్థులు చదువుకొని మంచి ఉద్యోగా లతో స్థిరపడి విదేశాలలో వివిధ రంగా లలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు మాకు ఈ కళాశాల వ్యవస్థాప కులు విద్యాప్రదాత శ్రీ తోటపల్లి సుబ్బయ్యకు మా కృతజ్ఞతలు.

పూర్వ విద్యార్థి. సందు యాదగిరి,జర్నలిస్ట్

దోస్త్ (అడ్మీషన్) ప్రక్రియ జరుగుతుంది



పాలెం డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న బీఏ (ఎల్)తెలుగు, బీఏ(హెచ్‌ఇపి), బీఎస్సీ (ఎంపీసీ, ఎంపీసీఎస్, బిజడ్సి, బిజడ్సిఎస్) కోర్సులందు డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన 2022- 23 విద్యా సంవత్సరం విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందుటకు డిగ్రీ ఆన్లైన్ సర్వీస్ తెలంగాణ దోస్త్ వెబ్సైట్లో అడ్మిషన్ చేసుకోగలరు. .దోస్తు మొదటి విడుత సీట్లు పొంది కళాశాల అందిస్తున్న వసతులను సౌకర్యాలను అన్నింటిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి దోస్త్ మొదటి ఫేస్ అప్లికేషన్లు జూన్ 10 వరకు గడువు ఉన్నది.

ఎస్.విద్యారాణి,కళాశాల ప్రిన్సిపాల్

దళితుల స్మశాన వాటికకు సీసీ రోడ్డు వేయాలి : కేవీపీఎస్



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని తంకర గ్రామంలో దళితుల స్మశాన వాటికకు సిసి రోడ్ వేయాలని కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య జిల్లా ఉపాధ్యక్షులు తంకర రాములు హాజరై మాట్లాడారు. తంకర గ్రామంలో పశువుల దవాఖాన నుండి ఆంజనేయ స్వామి ప్రభుత్వ భూమి నుండి 364 సర్వే నెంబర్ వరకు సిసి రోడ్డు వేసి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం వస్తే శవాలను తీసుకుపోయే పూడ్చడం కష్టంగా ఉందన్నారు. అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గుడిమల్కాపూర్ గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం 20 మంది దళిత కుటుంబాలకు ఇళ్ల స్థలాల కోసం ఎకరా భూమి ప్రభుత్వం ఇచ్చిందన్నారు. అట్టి భూమిని పెత్తందారులు ఆక్రమించుకున్నారని వారిపై చర్య తీసుకుని తిరిగి ఆ భూమిని దళితులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. నాయన పల్లి గ్రామంలో దళితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేకుంటే ఎంఆర్ఓ ఆఫీస్ ముందు నిరాహార దీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చన్న, ఎల్లప్ప, సహదేవ్, పెంటయ్య, చిన్నయ్య, పద్మమ్మ చిన్నమ్మ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ :

మండల పరిధిలోని తీర్మాలపూర్ గ్రామకి చెందిన ప్రసాద్ రెడ్డి(50) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపిన వెంటనే వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, మాజీ డిప్యూటీ సర్పంచ్ రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మలగల చంద్రయ్యమండల అధ్యక్షులు గుర్రంకడి యాదగిరి, కారుర్ శివ కుమార్, వంశీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు “వేగుచుక్క” పుస్తకావిష్కరణ

మహబూబ్ నగర్ : లుంబిని హై స్కూల్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి కె. లక్ష్మణ్ గౌడ్ రచించిన “వేగుచుక్క” కవితాసంపుటిని ఆదివారం ఉదయం10 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆవిష్కరించనున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, యువజన సర్వీసులు, క్రీడా, సాంస్కృతిక శాఖామాత్యులు డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారన్నారు. సభకు అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది బుర్రి వెంకట్రామారెడ్డి వ్యవహరిస్తారని, విశిష్ట అతిథులుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి విచ్చేస్తారన్నారు. గౌరవ అతిథులుగా ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, ప్రముఖ న్యాయవాది వి. మనోహర్ రెడ్డి, ఆత్మీయ అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వేంకటేశ్వర రెడ్డి పాల్గొంటారని, పుస్తకాన్ని ప్రముఖ కవి ఘనపురం దేవేందర్ సమీక్ష చేస్తారన్నారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆడకూతురు పెండ్లికి ఆర్థిక సాయం..

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడాతండా గ్రామ పంచాయతీలో వీస్లవత్ తండాకు చెందిన వీస్లవత్ రవీందర్ నాయక్ కూతురు రాజేశ్వరి(మంజుల) వివాహానికి10 వేల నాన్ చెరువు తండా గ్రామ పంచాయతీలోని యారోనిపల్లి తండా కు చెందిన రెడ్యానాయక్ కూతురు పెళ్లికి10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాందినర్సింహ నాయక్, సర్పంచ్ గోరి రవి నాయక్, ఉప సర్పంచ్ మహేందర్ నాయక్, గ్రామ అధ్యక్షులు రంజిత్ నాయక్, సీతారాం నాయక్, నరేష్ నాయక్, గోపాల్ నాయక్, తిరుపతి నాయక్, బల్కోటి నాయక్, సర్పంచ్ తనయుడు శ్రీనివాస్ నాయక్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిగ్గు శరం ఉంటే కేసీఆర్ ఇస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి ఇవ్వండి

- రైతులపై తీవ్ర వాక్యాలు చేసిన
- రైతులపై విరుచుకుపడ్డ మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి
- కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకుల మధ్య గొడవ

నవతెలంగాణ- మహమ్మదాబాద్



సిగ్గు శరం ఉంటే కెసిఆర్ ఇస్తున్న సంక్షేమ పథకాలు వాపస్ ఇవ్వాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి రైతులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మండల పరిధిలోని నంచర్ల క్లస్టర్ లో రైతు వేదికలో రైతు దినోత్సవ వేడుకలో భాగంగా బాల్ రెడ్డి అనే ఓ రైతు కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఏం చేస్తుందని రైతు దినోత్సవ వేడుకలు జరుపుతున్నారని బీఆర్ఎస్ నాయకులను,అధికారులను నిల దీశారు రైతు రుణమాఫీ.. రైతులు పండించిన వరి ధాన్యం క్వింటాల్ కు 6 కిలోలు తరుగు తీస్తుంటే.. ప్రభుత్వం గానీ అధికారులు గాని ఎందుకు పట్టించుకోవడం రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే రైతు దినోత్సవ వేడుకలు సంబరాలు ఎందుకని.... కెసిఆర్ ప్రభుత్వం రైతులకు చేసేది ఇదేనా... రైతులు రుణమాఫీ ఏమైందని నాయకులను ..అధికారులను నిల దీశారు. మరికొందరు రైతులు కూడా కేసీఆర్ ప్రభుత్వం పై మండిపడ్డారు. దీనిపై కలగ చేసుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. గత ప్రభుత్వ పాలనలో రైతులకు కనీసం కాళ్లకు చెప్పులు, తినేందుకు తిండి దొరకదే కాదని... కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు సంతోషంగా ఉన్నారని... కొందరు పనిగట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని. అలాంటివారు కేసీఆర్ ఇస్తున్న పథకాలు తీసుకోవద్దని, తీసు కున్న డబ్బులు తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని, తీవ్రవాఖ్యాలు చేశారు.దీంతో రైతులు,బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు గొడవ చోటు చేసుకున్నది. సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు గోపాల్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేఎం నారాయణ మధ్య గొడవ చోటు చేసుకున్నది. రైతులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలపడంతో సమావేశం లో తీవ్ర నినాదాల మధ్య గొడవ చోటు చేసుకుంది. దీంతో బీఆర్ఎస్ గాదిర్యాల్ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి కలగజేసుకొని ఇరు వర్గాలకు రైతులకు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.



మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తూ ప్రారంభోత్సవాలు చేస్తూ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శనివారం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా బికినీ బాయి అనే లంబాడ మహిళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత తాము ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్రతుకుతున్నామని తెలిపారు. ఇద్దరు చనిపోయిన రైతు కుటుంబాల సభ్యులు రాధ, నరేష్ మాట్లాడుతూ రైతు బీమా కిందకు తక్షణబాడ తమకు 5 లక్షల రూపాయలు వచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం సహకారంతో తాము ఉన్న పొలాన్ని సాగు చేసుకుంటున్నామని, ఎలాంటి ఇబ్బందులు లేవని, సమావేశంలో తెలిపారు. అంతకుముందు మంత్రి కోడూరు గ్రామంలో మూడు కోట్ల 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కేజీబీవీ పాఠశాలను ప్రారంభించారు. ప్రధాన రహదారి నుంచి కేజీబీవీ వరకు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించగా, తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని కూడా మంత్రి ప్రారంభించారు.పక్కనే ఉన్న చౌదర్పల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో పునరుద్ధరించిన బిటి రోడ్డును ప్రారంభించారు .అంతేకాక నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తనిఖీ చేశారు.గ్రామంలో 47 మంది కళ్యాణ లక్ష్మి కింద 47 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని ,273 మంది రైతులకు రెండు కోట్లకు పైగా రైతుబంధు ఇచ్చామని, 140 మందికి కేసిఆర్ కిట్ ఇచ్చామని, ఎల్‌ఓసి 6 లక్షల 12 వేల రూపాయలు ఇచ్చామని ,సిసి రోడ్లకు నాలుగు కోట్ల 60 లక్షలు వెచ్చించి నిర్మించామని,మిషన్ కాకతీయ కింద 33 లక్షల 95 వేలతో చెరువులను పునరుద్ధరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,,ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వేసవి యోగా శిక్షణా

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

శ్రీహనుమాన్ కరాటే, యోగా అసోసియేషన్ ఫౌండర్ కే. వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు వేసవి యోగా, కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులకు సీనియర్ మాస్టర్ వెంకటేశ్ ప్రత్యేక యోగా శిక్షణ అందజేస్తున్నారు. శనివారం చిన్నారులకు వివిధ అసనాల్లో శిక్షణ అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ చిన్నారులు చిన్నప్పటి నుంచి యోగా నేర్చుకోవడం వల్ల మానసికంగా ధృడంగా ఉంటారని, తద్వారా చదువులో కూడా రాణిస్తారని తెలిపారు. నిత్యం కరాటేతోపాటు యోగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. తమ అసోసియేషన్ అధ్వర్యంలో ఈ ఏడాది నిర్వహిస్తున్న వేసవి కరాటే, యోగా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని ఈనెల 11వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామని ఆయన తెలిపారు.

గిరిజన గురుకుల కళాశాలలో దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్ నగర్ : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ- హైదరాబాద్ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు కోరుతున్నామని మహబూబ్నగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి నాగార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు.2022-23 విద్యా సంవత్సరంలో పదోతరగతి ఉత్తీర్ణులైన రెగ్యులర్ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు రూ. 100/- చెల్లించి దరఖాస్తులను htpp//tgtwgurukulam.telangana.gov. in వెబ్ సైట్ లో సమర్పించాలని సూచించారు. ఇతర వివరాలను వెబ్‌సైట్ నుండి పొందవచ్చని, దరఖాస్తుల సమర్పణకు ఈ నెల 15 చివరి తేదీ అని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

రైల్వే మంత్రి రాజీనామా చేయాలి

మహబూబ్ నగర్ : ఒడిశా రాష్ట్రం లోని బహనాగ్ స్టేషన్ రైల్వే ప్రమాదానికి, పట్టాల పై రక్త పాతానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. రైల్వే మంత్రి వెంటనే రాజీనామా చెయ్యాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీన రాఘవాచారి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు మృతుల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం తో పాటు, భద్రత గల ఉద్యోగం ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాలను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్ప గిస్తున్నది. అందు కోసం ఆయా రంగాల రెగ్యులర్ ఉద్యోగులను తగ్గిస్తూ కాంట్రాక్ట్ కార్మికులను పెంచుతున్నది.ఈ మరణాలకు కూడా వీరు బాధ్యత వహించాలి. ప్రతి బాధిత కుటుంబానికి ఒక కోటి రూపాయల పరిహారం తో పాటు ప్రతి కుటుంబానికి ఒక భద్రత గల ఉద్యోగం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

దేశానికి అన్నం పేట్టే రైతు నిజాయితీపరుడు : మంత్రి

మహబూబ్‌నగర్‌లో..



మహబూబ్‌నగర్ : తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎండాకాలంలో సైతం చెరువులు అలుగులు పారుతూ రెండు పంటలను పుష్కలంగా పండి పండిస్తున్నాయని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా శనివారం అయన మహబూబ్ నగర్ జిల్లా, మహబూబ్ నగర్ మండలం కోడూరు గ్రామ క్లస్టర్ రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతు దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాకపూర్వం విద్యుత్తు,సాగు నీరు లేక చెరువులు ఎండిపోయి వ్యవసాయం చేయలేక బతుకుతెరువు కోసం రైతులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితులు ఉండేవని, రైతులు కూలీలుగా మారిపోయారని, అలాంటిది తెలంగాణ వచ్చిన తర్వాత 24 గంటలు ఉచిత విద్యుత్ తో పాటు, సాగునీరు, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు, పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రజల గౌరవం పెరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో సగానికి పైగా 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండిస్తున్నదని తెలిపారు. 70 ఏళ్లుగా అనేక కష్టాలు పడిన ప్రజలు ఇప్పుడు వ్యవసాయంతో పాటు, పరిశ్రమల ద్వారా లాభపడుతున్నారని, పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే మహబూబ్ నగర్ జిల్లా అంతట కాలువ ద్వారా నీరు పారిస్తామని,దీనితో మహబూబ్ నగర్ జిల్లా స్వరూప మారిపోతుందని, సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు .ఒక్క కోడూరు గ్రామంలోనే 1219 మంది రైతులకు 100 కోట్ల రూపాయలు రైతుబంధు కింద పెట్టుబడిగా ఇవ్వడం జరిగిందని మంత్రి వెల్లడించారు. అంతేకాక 214 మంది రైతులు చనిపోతే 10 కోట్ల 70 లక్షల రూపాయలు రైతు బీమా కింద వారి కుటుంబాలకు ఇచ్చామని ,గతంలో ఏ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని వారి ఇంటి దగ్గర కొనుగోలు చేయలేదని ,అలాంటిది తెలంగాణ వచ్చాక వారి ఇంటి దగ్గరే కొనుగోలు చేస్తున్నామని, నేరుగా ధాన్యం డబ్బులను వారి ఖాతాలలో వేస్తున్నామని తెలిపారు. రైతు నిజాయితీపరుడని ,దేశానికి అన్నం పెట్టే వాడని అన్నారు. కల్యాణ లక్ష్మి రైతుబంధు, రైతు బీమా, పెన్షన్ వంటి పథకాలను అమలు చేయడమే కాకుండా పాలనను చేరువ చేసేందుకు నూతన కలెక్టర్ కార్యాలయాన్ని నిర్మించడం జరిగిందని, మహబూబ్నగర్ జిల్లాను అత్యంత అద్భుతంగా తీర్చిదిద్ది అన్ని వృత్తులను కాపాడుతామని మంత్రి వెల్లడించారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. బో,, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడుతూ రైతు దినోత్సవం లో భాగంగా జిల్లాలోని 86 రైతు వేదికలలో రైతు దినోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. 2014 ముందు, తర్వాత రాష్ట్రంలో ,జిల్లాలో ఎన్నో మార్పులు వచ్చాయని, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీత తర్వాత మహబూబ్నగర్ జిల్లాలో రెండు లక్షల 18 ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా ఇప్పుడు 3లక్షల 15 వేల ఎకరాలకు సాగు పెరిగిందని అన్నారు. రైతు బీమా ద్వారా ప్రతి సీజన్లో 5000 రూపాయలు పెట్టుబడి కింద ఇవ్వడం జరుగుతున్నదని, రైతు చనిపోతే 5 లక్షల రూపాయలు రైతు బీమా ద్వారా ఇస్తున్నామని, 5000 ఎకరాలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి రైతు వేదికలను ఏర్పాటు చేయడం ద్వారా ఏవో, ఏఈఓ లతో సేవలందిస్తున్నామని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఎంపీపీ సుధా శ్రీ, వైస్ ఎంపీపీ అనిత , పిఏసిఎస్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్



తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని ఆయా గ్రామాల వద్ద రైతు దినోత్సవం జరుపుకున్నారు. బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామ రైతు వేదక భవనంలో రైతు కమిటీ అధ్యక్షులు నర్సింగ్ రావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ ప్రభుత్వం కొనసాగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే 1400 కోట్ల రూపాయలు బీమా సౌకర్యం చెల్లించినట్లు ఆయన అన్నారు.56 లక్షల ఎకరాలకు యాసంగి పంట ఒడ్లు పండించారని ఆయన రైతులకు గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ కాశిరెడ్డి దేవేందర్ , ఉడిత్యాల సర్పంచ్ మల్లేష్ యాదవ్ ,ఎంపీటీసీ ప్రదీప్ గౌడ్, ఎంపీటీసీ భర్త శంకర్ నాయక్, ఈరన్న పల్లిరాజు, ఈదమ్మ గడ్డ సర్పంచ్ దేవుజా నాయక్ శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్, ఆవుల నరేందర్ , ఈఓ మానస. రెవెన్యూ పలువురు రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

గండీడ్ :తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగాశనివారం మండలంలోని పెద్దవార్వాల్, వెన్నచెడ్,మన్సూర్ పల్లి తండా,

గండీడ్‌లో..



గండీడ్ రైతువేదికలల్లో ఘనంగా రైతు దినోత్సవాన్ని నిర్వహించారు.ప్రతి క్లస్టర్ కు సంబంధించిన గ్రామాల నుండి ఎడ్లబండ్ల ర్యాలీ గ్రామపంచాయతీ నుండిరైతు వేదిక వరకు నిర్వహించారు.మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగే రైతు సంబరానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్,రైతు సమన్వ య సమితి అధ్యక్షుడు ఉప్పరి గోపాల్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనా రాయణ, క్లస్టర్లకు సంబంధించిన స్పెషల్ ఆఫీసర్స్,రైతు కోఆర్డినేటర్స్,వివిధ గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు,పిఎసిఎస్ సింగిల్ విండో డైరెక్టర్స్ ,పంచాయతీ కార్యదర్శులు,ఏఈఓలు,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి,వివిధ గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని వ్యవసాయ రంగంలో కేసీఆర్ ముఖ్యమంత్రి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ బాలు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మిడ్జిల్,రాణిపేట, కోతుర్ ,వస్పుల, దోనర్, రైతు వేదికలలో పాల్గొని మాట్లాడారు. గతంలో ఎడారిగా ఉన్న మిడ్జిల్ మండల రైతుల కోసం అసంపూర్తిగా ఉన్న కాలువ పనులను రాత్రింబవళు తిరుగుతూ అక్కడే నిద్ర చేసి మండల రైతు లకు కృష్ణా జలాలు అందించిన జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అని తెలిపారు. అన్నాగారికి ప్రజలందరూ అండగాఉండాలని ఎంపిపి సుదర్శన్ అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ శ్రీనువాస్ రెడ్డి , రైతు సమన్యాయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాజీ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి. తహసీల్దార్ రాజీవ్ రెడ్డి, ఏవో సిద్ధార్థ, సర్పంచ్ లు రాధిక వెంకట్ రెడ్డి,సంయుక్త రాణి జైపాల్ రెడ్డి, మంగమ్మ శ్రీనువాసులు నిరంజన్, సునిత నర్సింహ రెడ్డి మంజుల భాస్కర్ నాయక్ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ లు పద్మమల్లయ్య,తిరుపతి నాయక్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,నర్సింహ,లింగంగౌడ్, రామస్వామి గౌడ్,రాఘవ రెడ్డి, సుకుమార్,వెంకటయ్య,జగన్ గౌడ్ ,సురేందర్ గౌడ్, దానియేలు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్‌లో..



మిడ్జిల్‌లో..



ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి.

నవతెలంగాణ చిన్నంబావి

చిన్నంబావి మండలం నూతనంగా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పకపోవడం విడ్డూరం.పాఠశాల,ఇంటర్మీడియట్ విద్య కోసం దూరపు ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి.ప్రభుత్వపాలకులు,అధికారులు మారు తున్న విద్యాభివృద్ధికి నోచుకోని వైనం. చిన్నంబావి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహాశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది,శరత్,డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి.కుమార్ తదతరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామాని కి చెందిన మీసాల బాలరాజు వయసు 35 అనారోగ్యంతో బాధపడుతుంటే మహబూబ్నగర్ లోని ఆసుపత్రి కి తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుంటే మార్గమధ్యలో శనివారం మృతి చెందాడు. మృతుడికి భార్య మీసాల నాగమ్మ కుమారులు ధనుంజయుడు శివ మల్లేష్ ఉన్నారు. భార్య మీసాల నాగమ్మ గ్రామపంచాయతీ వర్కర్లుగా పనిచేయడం జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి గ్రామ సర్పంచ్ ఆర్ మౌలాలి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



నవతెలంగాణ- వనపర్తి

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ పిలుపునిచ్చారు. సిపిఎం రేమద్దుల గ్రామం కమిటీ ఆధ్వర్యంలో ఎండి షర్ఫుద్దీన్ సంతాప సభను గ్రామ కన్వీనర్ ఎమ్. వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ లో పనిచేస్తూ సమాజం మారాలని కోరుకునే వ్యక్తి షర్ఫుద్దీన్ అని అన్నారు. వారికి సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నామని వారన్నారు. అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, గ్రామ కన్వీనర్ ఎం వెంకటయ్య, నాయకులు భగత్, కాజా, మల్లేష్, వెంకటయ్య, కుటుంబ సభ్యులులి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆకాంక్షలు ఆకాశంలోనే మిగిలాయి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- వీపనగండ్ల

తెలంగాణ ఆకాంక్షలు ఆకాశంలోనే మీగిలాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం ఎండి, మహబూబ్ పాషా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బాల్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగి 10 సంవత్సరాల అయినా సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది సంబరాలు జరుపుకుంటున్నది. కానీ రాష్ట్రం కోసం పోరాడిన ప్రజల ఆశలు ఆకాంక్షలు మాటేమిటి అని నిధులు నీళ్ల నియామకాలు ఆత్మగౌరవం స్వేచ్ఛ ప్రజాస్వామ్యం కోసమే కదా తెలంగాణ ప్రజలు పోరాడింది త్యాగాలు ఆశలు నిరాశలుగా మెలిగాయన్నారు. త్యాగాలు ఒకరివిగా భోగాలు మరొకరిగా పరిస్థితి మారిందన్నారు. ఖాళీలు నింపలేదు నోటిఫికేషన్ అవినీతి అక్రమాలకు నిలమయ్యాయన్నారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పార్ట్ టైం ఉద్యోగులకు రెగ్యులైజేషన్ చేయలేదన్నారు సంవత్సరాలుగా ప్రమోషన్లు ఇవ్వడం లేదన్నారు అధికారాలు అన్ని ఒక్కరి చేతిలో కేంద్రీకృతమై ఇది ప్రజాస్వామ్యం అన్నట్లుగా పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎండి మహబూబ్ పాషా , మురళి, మండల నాయకులు సంగినేనిపల్లి సర్పంచ్ హార్ మౌలాలి, ఈశ్వర్ నాగరాజు ,రామచంద్రయ్య గౌడ్ తదితరులున్నారు

పరిశుద్ధ కార్మికులు సేవలు మరువరానిది

నవ తెలంగాణ- పాన్‌గల్



ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధి కోసం సహకరించండి, పరిశుద్ధ కార్మికుల సేవలు మరువ రానిదిని మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి, ఎంపీఓ రఘురామయ్య, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ అన్నారు. పరిశుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరిశుద్ధం కార్యక్రమం భాగంగా పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండా లో తెలంగాణ గిరిజన సంఘం ఐద్వామహిళా సంఘం చేపట్టిన ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని దాదాపు ఏడు రోజులు పాటు గ్రామంలో తెలంగాణ గిరిజన సంఘం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రజలు శ్రమదాన చేశారని గుర్తుచేశారు. ఏడు రోజులు పాటు జరిగిన పరిశుద్ధ కార్యక్రమంలో సేవలు అందించిన పరిశుద్ధ కార్మికులకు సర్పంచ్ శాంతమ్మ గ్రామ కార్యదర్శికి ఘనంగా సన్మానించారు. ఎక్కడ జరిగిన కార్యక్రమాన్ని మండల అధికారులు సందర్శించారు. మరుగుదొడ్లు రోడ్ల పరిశుద్యం, ఉపాధి హామీ పనులు గ్రామాలు వివిధ అభివృద్ధి పనులపై అధికారు పరిశీలించారు. కార్యక్రమంలో భాగస్వామ్యం గ్రామ సర్పంచ్ శాంతమ్మ గ్రామ కార్యదర్శి నర్మదా పరిశుద్ధ కార్మికులకు అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెల్ల రాళ్లపల్లి తండాలో మిషన్ భగీరథ వాటర్ బందు

• పట్టించుకొని పాలకులు



నవతెలంగాణ- పాన్‌గల్

రాష్ట్ర ప్రభుత్వం త్రాగే నీరు అందించాలని ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ నీటి సరఫరా సరిగా కావడం లేదని తెల్ల రాళ్లపల్లి తాండ ప్రజలు తెలిపారు. ప్రతినెల ఆరు ఏడు రోజులు నీటి బందు కావడంతో తీవ్ర ఇబ్బందులకు గురవౌతున్నారు. పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తాండ లో నాలుగు రోజుల నుండి మిషన్ భగీరథ నీటి బంద్ కావడంతో తాండవ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ శాంతమ్మ ఎన్నోసార్లు అధికారులకు దృష్టి తీసుకు వెళ్లిన ప్రయోజనం లేదన్నారు. ఆ గ్రామంలో ఐదు సంవత్సరాల కిందట మిషన్ భగీరథ కొత్త ట్యాంక్ నిర్మాణం చేయడం జరిగింది. వాటర్ వాటర్ ట్యాంక్ లో నేటికీ వరకు కూడా నీటి సరఫరా చేయలేదన్నారు. నీటి సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ మిషన్ భగీరథ జిల్లా అధికారులకు కొల్లాపూర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. ఇప్పటికీ పది సార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఇప్పుడు అప్పుడు కాలయాపన చేస్తున్నారు తప్ప మంచినీటి సరుపర చేయడం లేదని వారు విమర్శించారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లోఈనెల 30వ తేదీ వరకు మంచినీటిసమస్య పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ నిరాహార దీక్ష చేపడతామని వారి హెచ్చరించారు

వలసల నివారణతోనే రైతుల జీవితాల్లో వెలుగు

• రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
• రైతు వేదిక క్లస్టర్ సెంటర్లో రైతుల సంబురాలు



వనపర్తిలో..

నవతెలంగాణ - వనపర్తి

వలసలను అరికట్టి, రైతుల జీవితాల్లో వెలుగులు నింపి, రైతే రాజుగా నేడు గ్రామ గ్రామాన రైతులు "రైతు దినోత్సవాన్ని" ఆనంద ఉత్సాహాలతో సంబరాలు చేసుకుంటున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు..శనివారం నాగవరం సమీపంలోని రైతు వేదికలో రైతు దినోత్సవం వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచంద్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, రైతు వేదికల అబ్జర్వర్ జ్యోతిర్మయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు లక్ష్మయ్య, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా గొర్ల, కాపర్ల సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్, ఉద్యాన శాఖ అధికారి సురేష్, నాగవరం, రాజనగరం పిఎసిఎస్ చైర్మన్ లు మధుసూదన్ రెడ్డి, రఘు వర్ధన్ రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ నరసింహులు. వ్యవసాయ శాస్త్రవేత్తలు భరత్ భూషణ్, శైల, విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకు ముందు ట్రాన్స్పోర్ట్ కార్యాలయం నుండి నాగవరం రైతు వేదిక వరకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి ఎడ్ల బండిపై ర్యాలీగా రావటం సంతోషాన్ని కలిగిస్తున్నదని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఆనందంగా నిర్వహించుకుంటున్నారని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు సాధించలేని ఫలితాలను గత తొమ్మిది సంవత్సరాలలో వ్యవసాయ రంగంతో పాటు వివిధ రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించామని మంత్రి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వలసలు ఎక్కువగా ఉండేవని, ప్రస్తుత తెలంగాణలో ఎటు చూసినా పచ్చని పంట పొలాలతో, చెరువులు కుంటలు, ప్రాజెక్టులు నీళ్లతో కళకళలాడుతున్నాయని మంత్రి అన్నారు. వ్యవసాయ రంగంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నదని మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడ చూసినా రైతులు ఎంతో ఆనందంగా సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన అన్నారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలు ఉండేవని, ప్రస్తుతం ప్రభుత్వ పథకాల ద్వారా రైతులు వ్యవసాయ సాగు సంతోషంగా చేస్తున్నారని ఆయన అన్నారు. రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తున్నదని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంకేతికతను పెంపొందించేందుకే రైతు వేదికలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతులు తమ సమస్యలను రైతు వేదికలలో చర్చించుకుని, శాస్త్రవేత్తల తగు సలహాలు, సూచనలు పొందుటకు రైతులకు ఈ వేదిక ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. జిల్లాలో 1,64,479 మంది రైతులకు రైతు బంధు పథకం ద్వారా రూ. 1,602 కోట్ల రెండు లక్షల మొత్తాన్ని రైతు ఖాతాలలో జమ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు మరణించిన రైతు వారసులకు రైతు బీమా పథకం ద్వారా 2,743 మంది రైతులకు రూ.137 కోట్ల 15 లక్షల మొత్తాన్ని రైతు బీమాగా చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయి చందు మాట్లాడుతూ గిరిజన తండాలలో, మారుమూల పల్లెల్లో బతుకుదెరువు లేక, పంటలు పండక, నీటి, కరెంటు సౌకర్యాలు లేకపోవటంతో వేరే రాష్ట్రాలకు వలసలు వెళ్లేవారని, వారి కుటుంబాల పరిస్థితులను అర్థం చేసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు అండగా నిలిచి ఉచిత కరెంటును అందిస్తున్నారని, పంట పొలాలకు పుష్కలంగా నీటిని సమకూర్చారని, పంట పెట్టుబడి కింద రైతుబంధు, ఉచిత విత్తనాల పంపిణీ ఏర్పాటు చేసి రైతులు ఏ విధంగా నష్టపోకూడదని అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో ఏ రైతును అడిగిన సంతోషంగా తమ కుటుంబాలతో ఏ ప్రాంతం వాళ్లు, ఆ ప్రాంతంలో నివసిస్తున్నట్లు ఆయన సూచించారు.వ్యవసాయ మంత్రి కృషితో గొలుసుకట్టు విధానం ద్వారా చెరువులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులు, కుంటలు నీటితో దర్శనమిస్తున్నాయని ఆయన అన్నారు. ఎత్తిపోతల పథకాలు, ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా రాష్ట్రంలో ఎటు చూసినా పుష్కలంగా నీరు కనిపిస్తున్నదని, మంత్రి నీటిపారుదల, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున వ్యవసాయ రంగం ఎంతో అభివృద్ధి సాధిస్తున్నదని ఆయన అన్నారు. నేడు రైతు వేదికలను అందంగా ముస్తాబు చేసి, రైతులు సంబరాలు చేసుకోవడంపై ఆయన సంతోషంగా ఉందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అంతకు ముందు పెద్దగూడెం వ్యవసాయ మహిళ కళాశాల విద్యార్థులు సాయి శరణ్య మాట్లాడుతూ ఒకప్పుడు ఆడపిల్లలు పుడితేనే భారంగా భావించేవారని, ప్రస్తుత తెలంగాణలో గర్భిణీ స్త్రీ నుండి బిడ్డ పుట్టే వరకు సంరక్షణ బాధ్యత, కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల విద్యార్థి సుప్రజ మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయడం ద్వారా సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా, ఈ ప్రాంతంలోనే తాము చదువుకోగలుగుతున్నామన్నారు. నేర్చుకున్న విషయాలను రైతులు ఉన్న తమ తల్లిదండ్రులకు వివరించడం ద్వారా వారు పంట సాగు చేసుకోవడంలో ఉపయోగపడుతున్నాయని ఆమె తెలిపారు.నరసింహారావు, గొల్లపల్లి గ్రామంలో 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని, సుమారు 10 లక్షల ఆదాయం లబ్ధి పొందినట్లు ఆయన వివరించారు. చంద్రయ్య, నందిమల్ల గడ్డ, ఒకప్పుడు వలసలు వెళ్లే వారిమని, ప్రస్తుతం ప్రభుత్వం నీటి సౌకర్యాలు కల్పించడంతో వరి పండిస్తున్నానని ఆయన తెలిపారు. సత్యనారాయణ. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి మాట్లాడుతూ ప్రస్తుతం నీటి సౌకర్యాలతో వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి పొంది, ఆదాయం పొందుతున్నట్లు ఆయన వివరించారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ 3.5 ఎకరాలలో పంటలు పండిస్తున్నానని, పంటల మార్పిడి ద్వారా అధిక ఆదాయాన్ని పొందుతున్నానని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన పొందాలని ఆయన అన్నారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత కరెంటు, నీటి సౌకర్యం కల్పించినందున వ్యవసాయం సాగు అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. హరీష్ రెడ్డి, (అంగవైకల్యం కలిగిన రైతు) కొత్తకోట, పది ఎకరాలలో వరి పంట సాగు చేసి అధిక దిగుబడి పొందుతున్నానని, వ్యవసాయ అధికారి సూచనల మేరకు ప్రస్తుతం ఆయిల్ పామ్ సాగు చేస్తున్నట్లు ఆయన వివరించారు.వ్యవసాయ శాస్త్రవేత్త డా.భరత్ భూషణ్ మాట్లాడుతూ భూమిలో నత్రజని శాతం తెలుసుకొని పంటలు ఎంచుకోవాలని ఆయన అన్నారు. దీని ద్వారా భవిష్యత్తు తరాలకు మనం సారవంతమైన భూమిని అందించిన వారము అవుతామని ఆయన అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంట కాలాన్ని ముందుకు తీసుకువచ్చే విధంగా పంట వేయాలని ఆయన తెలిపారు. ఆర్గానిక్, జీనుగా ఎరువులు వాడటం వలన భూమి సారవంతంగా ఉంటుందని, ప్రతి ఒక రైతు దీనిపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. డా. శైల, శాస్త్రవేత్త, పాలెం, మాట్లాడుతూ పంట సాగు చేసే ముందు విత్తన శుద్ధి. నేల శుద్ధికి ప్రాముఖ్యతనివ్వాలని ఆమె అన్నారు. పంట పొలాలకు తెగుళ్ల రాకుండా నివారిస్తుందని, వేప పిండి ఉపయోగించడం ద్వారా పంటలకు పురుగు, తెగుళ్లను నివారించవచ్చునని ఆమె తెలిపారు.డా. నరసింహారెడ్డి, శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, మాట్లాడుతూ భూమిలోని మిథైల్ విష వాయువును నివారించాలని రైతులకు ఆయన సూచించారు. తడి, పొడి విధానాన్ని అవలంబించడం ద్వారా భూమి పాడవకుండా నివారించవచ్చునని రైతులకు ఆయన సూచించారు. ఇప్పటివరకు 16 జిల్లాలలో తడి, పొడి విధానాన్ని అమలు చేస్తున్నామని, వనపర్తి జిల్లాలో ఈ విధానంపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అనంతరం రవి సాగర్, హరీష్ రెడ్డి, స్వామి ఉత్తమ రైతులను జిల్లా కలెక్టర్ తో కలిసి, మంత్రి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సుధాకర్ రెడ్డి, సురేష్, పెద్దగూడెం వ్యవసాయ మహిళ కళాశాల ప్రిన్సిపల్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతు వేదిక సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : సీఎం కేసీఆర్ రైతాంగానికి పెద్ద పీట వేస్తూ..రైతును రాజుగా మార్చే దిశలో పరిపాలన కొనసాగిస్తున్నారని డీసీసీబీ డైరెక్టర్ కొట్టం వంశిధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు.అందులో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని కొత్తకోట మండలంలోని పాలెం, అమడబాకుల, అప్పరాల, కనిమెట్ట గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. పాలెం,సంకిరెడ్డి పల్లి నుండి రైతులు పెద్ద ఎత్తున కొట్టం వంశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో బయలుదేరారు. అలాగే సంకిరెడ్డి పల్లి నుండి పాలెం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మున్నా, రవీందర్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మైబు, బాలకృష్ణ రెడ్డి, మాజీ మార్కెట్ సాక బాలనారాయణ,ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,విద్యార్థి విభాగం నాయకులు శ్రీనుజీ,మమ్మలపల్లి సర్పంచ్ కురుమయ్య,సత్యహల్లి సర్పంచు వెంకటరామిరెడ్డి, అమడవాకుల ఎంపిటిసి శేసిరెడ్డి, బాబు రెడ్డి, ఆనంద్ రెడ్డి, వెంకటన్న గౌడ్, బాలరాజు, అలీం, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి : నాగపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతుల దినోత్సవ రైతు వేదిక క్లస్టర్ పరిధిలోని గల గ్రామలు గౌరిదేవి పల్లి, బండరాయి పకుల, శానాయిపల్లి గ్రామాల నుంచి రైతులు డిప్యూటీ తహసిల్దార్" రామకృష్ణ పక్స్ ఛైర్మన్ రఘు యదవ్, రైతుబందు సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి (వాయిస్ ఎంపీపీ) మధుసూధన్ రెడ్డి, "ఎంపీడీవో" సుజాత. డిటి రామకృష్ణ,నాగపూర్ గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి శ్రీశైలం,ఉపసర్పంచ్ సునిత వెంకటేష్,బండరాలు పకుల సర్పంచ్ జలగం పార్వతమ్మ,ఉపసర్పంచ్ రేణుక కిరణ్ " గ్రామస్తులు" పాల్గొన్నారు

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోపాల్దిన్నె కల్వరాల్ల పుల్గర్ చర్ల తూముకుంట బొల్లారం గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో రైతులు తో కలిసి ప్రజా ప్రతినిధులు అధికారులు ర్యాలీలు నిర్వహించారు. వీపనగండ్లలో ఎంపీపీ కమలేశ్వరావుకు బి ఆర్ఎస్ మండల నాయకులు ముంత మల్లయ్య యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాండు నాయక్ ఎంపీడీవో కథలప్ప, ఎంపీఓ బద్రీనాథ్, ఏపీవో శేఖర్ గౌడ్, ఏవో డాకేశ్వర్ గౌడ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, ఏపీఎం రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, జూనియర్ అసిస్టెంట్ రాఘవేందర్ మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజశేఖర్ కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా, తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ డైరెక్టర్, సంగనేనిపల్లి సర్పంచ్ ఆర్ మౌలాలి, తూముకుంట సర్పంచ్ మానస మౌలాలి, గోపాల్ దీన్నే సర్పంచ్ విజయ్ కుమార్, పుల్గర్ చర్ల సర్పంచ్ ఎద్దుల అరుణ సురేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



వనపర్తిలో..

ఆత్మకూరు : ఆత్మకూర్ అమరచింత మండల పరిధిలోని వివిధ క్లస్టర్ రైతు వేదికలలో శనివారం ఘనంగా రైతు దినోత్సవం నిర్వహించారు, మండల పరిధిలోని ఆరేపల్లి ,జూరాల, మూలమల్ల గ్రామాలలో రైతు దినోత్సవం నిర్వహించారు.కార్యక్రమంలో వివిధ గ్రామ సర్పంచులు ,ఎంపీటీసీలు ,రైతు సమితి సభ్యులు, జెడ్పీటీసీ మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు ,మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, క్లస్టర్ పరిధిలోని గ్రామ రైతులు పాల్గొన్నారు.

ములమల్ల రైతు వేదిక నందు క్లస్టర్ పరిదిలోని గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు ,ఆత్మకూరు మున్సిపల్ చైర్, పర్సన్ వైస్ చైర్మన్ ,మండల తాసిల్దార్ సింధుజ ,మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ ,మరియు పిఎసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి ,మరియు క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

జూరాలలో జరిగిన రైతు దినోత్సవంలో గ్రామ ప్రజలు రైతు వేదిక సమీపంలో సమావేశం ప్రారంభంలో సమీపంలో కాలనీకి చెందిన ప్రజలు కాలనీలోని అంజనేయ స్వామి దేవాలయం గతంలో ఎమ్మెల్యే హామీ ఇచ్చి నెరవేర్చలేదని అందుకు నిరసనగా సమీపంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నిలుపుదల చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని గ్రామ సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారి నారాయణ ,మండల విద్యాధికారి, భాస్కర్ సింగ్, వీవిద గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పెద్దమందడి : తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు దేశంకే దిక్సూచిగా పనిచేస్తున్నాయని జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన రైతు వేదికలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు, ఉప సర్పంచ్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి : చెన్నారం గ్రామంలో రైతు వేదిక క్లస్టర్ పరిధిలో చీరకపల్లి, గొల్లపల్లి, గాంధీనగర్, రైతు దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి "సింగిరెడ్డి వసంతి" హాజరయ్యారు. చెన్నారం క్లస్టర్ పరిధిలోని మూడు గ్రామాల రైతులు చెన్నారం బస్టాండ్ దగ్గర డప్పు వైద్యాలతో ఎడ్ల బండ్లు ట్రాక్టర్లతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమానికి ఎంపీపీ సేనాపతి, చెన్నారం గ్రామ సర్పంచ్ రమేష్, చిర్కపల్లి గ్రామ సర్పంచ్ దొడ్ల ఇంద్ర రాములు , గొల్లపల్లి గ్రామ సర్పంచ్ సునీల్, మూడు గ్రామల రైతు కోఆర్డినేటర్స్ నాగిరెడ్డి, అర్జున్ రావు, రాములు, మూడు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు తహసిల్దార్ శ్రీరాములు, మండల పంచాయతీ ఆఫీసర్ భవాని, హాజరయ్యారు.

పెద్దమందడి : పెద్దమందడి మండల పరిధిలోని మొజర్ల కొండా, లక్ష్మణ్ డాక్టర్ పి.సైదయ్య ఉద్యాన కళాశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రైతు దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, ముఖ్య అతిథి గారి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల అధికారి బి. రాజశేఖర్, డాక్టర్ విజయ, డాక్టర్ పూర్ణిమ మిశ్ర, డాక్టర్ షహనాజ్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..



కొత్తకొటలో..



పెద్దమందడిలో..



రేవల్లిలో..



విపనగండ్లలో..

ప్రజల చమట చుక్కల నుండి పాట పుట్టింది..!



నవతెలంగాణ - వనపర్తి

పొద్దస్తమానం కూలినాలు చేసి పనిచేసే రైతులు, ప్రజల రైతులు కూలీలు కార్మికుల చెమట చుక్కల నుండి పాట పుట్టిందని ప్రముఖ వాగ్గేయకారుడు,కవి జయరాజు అన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్లో పట్టాకుపట్టాభిషేకం కార్యక్రమం జరిగింది. ఈ సభకు నిర్వాహక అధ్యక్షులు డి. కృష్ణయ్య అధ్యక్షత వహించారు..తెలంగాణ సాహితి ,ప్రజా నాట్యమండలి, తెలంగాణ రాష్ట్ర జానపద కళా కారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ పాటకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని జడ్పీ చైర్మన్ ఆర్. లోక నాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన హాజరైన జయరాజు మాట్లాడుతూ పాట ప్రకృతిలోని మానవ సంబంధాలను పెంపొందిస్తుందని, ప్రకృతిని అనుసరించే మానవ జీవితాలు ఉంటాయని అన్నారు.కూలీలు పనిచేసేటప్పుడు తమ నోళ్ళ నుండి ఆశువుగా వచ్చిందే పాట అన్నారు .పాట జనచైతన్యాన్ని కదిలిస్తుందన్నారు. పాట వల్ల విప్లవాలు వచ్చాయని, పాట వల్ల రాష్ట్రాలు ఏర్పడ్డాయని అన్నారు .పాట ప్రజల కోసం ఉండాలని ప్రజల కోసమే కవిత్వం రాయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందాచారి మాట్లాడుతూ చెమట చుక్కలు చిందించండి రాల్చందే పని జరగదు అన్నారు. చెమట చుక్కల ధారపోసేటప్పుడు పాట పుట్టింది అన్నారు పాట ప్రజల జీవితాలను మేల్కొలిపే విధంగా ఉండాలని ప్రజలలో మానవ సంబంధాలను పెంపొందించే విధంగా ఉండాలన్నారు. కలిసి మెలసి బతుకుతున్న ప్రజల్లో విభేదాలు సృష్టిస్తూ కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన అన్నారు .జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సంక్షేమం కాంక్షించే పాట, కవిత్వము గొప్పదని అలాంటి రచయితలను , గాయకులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని దాదాపు 100 మందికి పైగా గాయకులు హాజరై తమ పాటలు వినిపించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు వేముల ఆనంద్ కట్టా నరసింహ, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిట శ్రీధర్, ప్రజావైద్యశాల ప్రముఖ డాక్టర్ మురళీధర్ ,జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోహన్ కుమార్ యాదవ్. తెలంగాణ ప్రజల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ గుప్తా, తో పాటు జానపద కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు డప్పు స్వామి, మెసేజ్ నిర్వాహకులు గంధం నాగరాజు, రాజా రామ్ ప్రకాష్ చీర్ల నాగేంద్రము కాకమాంజనేయులు భూరోజు గిరిరాజాచారి తదితరులు పాల్గొన్నారు.





క్రికెట్ టోర్నీ విజేతగా తలుపునూరు

నవతెలంగాణ - రేవల్లి

తలుపునూరు గ్రామ క్రికెట్ టీం యూత్ క్రీడాకారులు శనివారం గుడిపల్లి గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో గుడిపల్లి తలుపునూరు టీం లు ఆడగా, తలుపునూరు గ్రామానికి చెందిన క్రికెట్ టీం 67 రన్ పరుగులు చేశారు. రొండు ఇన్నింగ్ ప్రారంభించిన గుడిపల్లి టీం 47 పరుగులు చేసింది. దీంతో తలుపునూరు జట్టు 20 పరుగులతో విజయం సాధించింది. గుడిపల్లి గ్రామ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకుడు రామస్వామి మొదటి విజేతలకు రూ. 12వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేశారు, రెండవ విజేత గుడిపల్లికి 8000 నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందించారు. కార్యక్రమంలో క్రీడాకారులు ఆల్తాఫ్, గౌతమ్, భాస్కర్, ఇలియాస్, మిల్ట్ ఆఫ్రూ, నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు..!



నవతెలంగాణ- కల్వకుర్తి
నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తుర్కలపల్లి, లింగసానిపల్లి గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరిగి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే నియోజ కవర్గంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలకు కవాల్సిన మౌలిక వసతుల కల్పనకు ఫౌండేషన్ కృషి చేస్తుం దని చెప్పారు. పదవులు ఆశించి నియోజకవర్గంలో పర్యటించడం లేదని ప్రజ లకు సేవలు అందించడానికి ఫౌండేషన్ ద్వారా ప్రజల ముందుకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్ బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ విజేందర్‌రెడ్డి, వెంకటయ్య గౌడ్, శేఖర్ రెడ్డి, మహమ్మద్ అన్వర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ- వెల్దండ
మండలంలోని కొట్ర గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు తండ్రి జంగారావు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ పోతుగంటి రాములు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి గ్రామానికి వెళ్లి జంగారావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సర్పంచ్ కుటుంబ సభ్యులును ఓదార్చారు. ఎంపీతోపాటు సీనియర్ నాయకులు నాగిళ్ల తిరుపతయ్య, రాఘవేందర్ ఉన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



నవతెలంగాణ -కందనూలు
తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ సైన్స్ కళాశాల అవరణలో ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో సైన్స్ డిగ్రీ కళాశాల అండ్ పీజీ కాలేజీ విద్యార్థులు 32మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా సెక్రెటరీ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. సైన్స్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీమని, వీరిని ఆదర్శంగా తీసుకొని మరింతమంది యువతీ, యువకులు ముందుకురావాలని కోరా రు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ శ్రీధర్, జిల్లా యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ డి.కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కృష్ణరావు, కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా, వైస్ ప్రిన్సిపల్ షేక్ ఖాజబీ, అధ్యాపకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవ తెలంగాణ- వెల్దండ
మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల వినోదకు సీఎం సహాయనిధి ద్వారా రూ. 36 వేలు సీఎం సహాయ నిధి చెక్కు లను శనివారం ఎమ్మెల్సీ కసి రెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లడుతూ.. పేదల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్సీ అన్నారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి యువసేన నాయకులు కేశమల్ల కృష్ణ, నేష్ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి
మండల పరిధిలోని దేవునితిరుమలాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన విద్యుత్తు షాక్ తో మరణించిన గ్రామపంచాయతీ కార్మికురాలు రేణుకకు రూ. 20 లక్షల ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు అలాగే దండోరా నాయకులు సీపీఎం నాయకులు శనివారం రాస్తారోకో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బుల్లెద్దుల శ్రీనివాసులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గులాం రసూల్, దండోరా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి నాటక ప్రదర్శనకు విరాళం

నవ తెలంగాణ- వెల్దండ
మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో మల్లిఖార్జున స్వామి నాటక ప్రదర్శనకు ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ దార్ల కుమార్ రూ. 20 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్ల డుతూ.. గ్రామీణ కలలను కళాకారులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వారికి ప్రోత్సాహకంగా వెన్నుజన్నుగా నిలవడం సంతోషకరమైన విషయం అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు , కళాకారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత


నవ తెలంగాణ- వెల్దండ
మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన పెరుమల్ల శంకర్ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కేశమల కృష్ణ, తదితర నాయ కులు శంకర్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కా ర్యక్రమంలో గ్రామస్తులు కేశమళ్ళ బిక్షపతి, నీరటి వాసు, సుధాకర్, వెంకటేష్, శ్రీశైలం, మహేశ్, భరత్, కిరణ్, మహేశ్ , ప్రకాశ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి
విద్యుత్ షాక్‌కు గురై దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికురాలు రేణుక శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. మృతురాలు కు టుంబా నికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి సీఐటీయూ, మండల గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యం లో ధర్నా చేసి అనంతరం డీఎల్పీవో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం పోస్టుమార్టం కోసం కొల్లాపూర్ తీసుకువెళ్లిన మృతురాలు రేణుక శవంతో మండల కేంద్రం లోని అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లా డుతూ.. పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిర్లాపూర్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం గ్రామపంచాయతీ వర్కర్లు. బోలె చిట్టెమ్మ, బిజినపల్లి చిట్టెమ్మ, కేశంపేట రేణుక జెండాను తీస్తున్న సందర్భంగా 11 కేవీ విద్యుత్ వైర్లకు ఇనుప గొట్టం తగిలి షాక్‌గురై రేణుక అక్కడికక్కడే మృతి చెందారు. బోలె చిట్టెమ్మ బిజినపల్లి చిట్టెమ్మ లకు తీవ్ర గాయాలు కావడంతో వీరిని నాగర్ కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించినట్లు ఆయన అన్నారు. చనిపోయిన మృతురాలి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వా నికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి చంద్రయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు శంకర్, సురేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాషన్న, రవి, మద్దిలేటి, రాజేందర్, రాముడు, ఎల్లమ్మ, చెన్నమ్మ, బాలేశ్వరమ్మ మైసమ్మ, సాయిరాం, వెంకటేష్, గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
ఆదివారం 4 జూన్ 2023



ఇరిగేషన్ భూములలో మొక్కలు పెంచాలి

- అడిషనల్ కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ - తిమ్మాజీపేట
పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న ఖాళీ భూములలో మొక్కలు పెంచాలని అడిషనల్ కలెక్టర్ మను చౌదరి అధికారులకు సూచించారు. మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామ సమీపంలోని ఇరిగేషన్ భూములను శనివారం ఆమె పరిశీలించారు. గుమ్మకొండ గ్రామ సమీపంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కాలువకు అతి సమీపంలో ఉన్న భూములలో కొందరు రైతులు ఎలాంటి అనుమతి లేకుండా పంటలు సాగు చేస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ ఇరిగేషన్ మండల ఆధికారులతో కలిసి ఇరిగేషన్ భూములను పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఇరిగేషన్ పేర ఉన్న భూములను గుర్తించి రెవెన్యూ అధికారుల ద్వారా సర్వే చేయించి ఎంత భూమి ఉన్న అందులో మొక్కలు పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయనతోపాటు ఎంపీడీవో కరుణశ్రీ, ఏపీవో నరసింహులు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రైతు దినోత్సవం



నవతెలంగాణ - తిమ్మాజిపేట
రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్య విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుబంధు రూపంలో రైతులకు పెట్టుబడి సహాయం ఎకరాకు సంవత్సరానికి పదివేల చొప్పున అంది స్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతును రాజు చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. అంతకుముందు అలంకరించిన ఎద్దుల బండిపై ఎమ్మె ల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఊరేగింపుగా రైతు వేదిక వద్దకు చేరుకు న్నారు. మహిళలు బతుకమ్మలను తీసుకురాగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతుబంధు రైతుబీమా పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులు ఏ విధంగా లబ్దిపొందాం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఏవో వెంకటేశ్వర్లు డీఈవో గోవిందరాజులు, ఆర్డీవో నాగలక్ష్మి, రైతుబంధు అధ్యక్షుడు గొర్ల వెంకటస్వామి, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జోగు ప్రదీప్, సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు రజాక్, ఎం పీటీసీ సభ్యురాలు లీలావతి, తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో కరుణశ్రీ, పీఏసీ ఎస్ వైస్ చైర్మన్ రాందేవ్‌రెడ్డి, ఎంపీవో బ్రహ్మాచారి, ఏవో కమల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: మండలంలోని తూడుకుర్తి, పులిజాల, గుడిపల్లి ,పెద్ద ముద్దునూరు, మంతటి, నాగనూర్, 9 రైతు వేదికలలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతి థులుగా నల్లవెల్లి గ్రామ రైతువేదికలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.. తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో సాధిం చిన పథకాలు గురించి రైతులకు తెలియజేశారు. ఆయా రైతు వేదికలకు ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వంగూరు: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంతోపాటు 9 క్లస్టర్లలో రైతు వేదిక ఆవరణంలో రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి పలు అంశాలపై సూచనలు చేశారు. ప్రతి క్లస్టర్‌కు ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి అన్నిఏర్పాట్లు జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సంబరాలు జరగడానికి ప్రత్యేక చొరవ తీసుకొని తాసిల్దార్ రాజు నాయక్, ఎంపీడీవో విజయ భాస్కర్, ఎంపీపీబీమమ్మ అధికారులను ప్రజాపతినిధులను ఏకతాటిపైకి తీసుకొచ్చి సంబరాలు నిర్వహించారు. రైతులు తమ కాడేద్దులతో అలంకరణలు విన్యాసాలు, ర్యాలీ డప్పుల చప్పుడు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రతి క్లస్టర్ వద్ద అన్నదానం చేశారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్రంలోని రైతులు సుభిక్షంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్మని అందుకే రైతుల కోసం పలు సంక్షేమ పథకాలు పెట్టి పెట్టారని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిల్లిగుంట్ల నాగరాజు, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం తెలంగాణ రాష్ట్ర అవ తరణ దశాబ్ది ఉత్సవాలు భాగంగా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సమన్వయ సమితి అధ్యక్షుడు పిల్లిగుండ్ల నాగరాజు, జెడ్పీటీసీ శ్రీమతి మేకల గౌర మ్మచంద్రయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 9 సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి, సంక్షేమానికి వివరించాలని ఉద్దేశం తోనే రైతు దినోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం రైతు వేదిక దగ్గర సాముహిక భోజనాలు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని గంట్రావుపల్లి, ముష్టిపల్లి , వెన్నచర్ల,పెద్ద కార్పా ముల, సాతాపూర్, చంద్రకలు, గ్రామాలలోని రైతు వేదికలలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతు లు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ సర్పంచ్ పగడాల చిన్న య్య, వైస్ ఎంపీపీ దీపిక లక్ష్మణరావు, గుంటి శేఖర్, నారాయణపల్లి సర్పంచ్, మహాసముద్రం సర్పంచ్ అలాగే, గంట్రావుపల్లి, గ్రామ సీనియర్ నాయకులు రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు సందు బాబురావు, గ్రామ సెక్రెటరీ, గ్రామ కారోబార్ శ్రీనివాస్‌చారి, చీర్ల కృష్ణ, పగడాల వెంకట్, ఎల్లోజూ అరవింద్ చారి గ్రామ రైతులు, యువకులు ,పెద్దలు తదితరులు పాల్గొనారు.

పెంట్లవెల్లి : మండల పరిధిలోని జటప్రోల్, కొండూరు, పెంట్లవెల్లిలో రైతు వేదికలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వివిధ రకాల స్కీంలు వాటి ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమా మహేశ్వరమ్మ, సమాన్యవే సమితి గ్రామ కో-ఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయడంతో పాటు, వారి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ప్రజలందరికీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాయన్నారు. జిల్లా కో-ఆప్షన్ మతిన్, పెంట్లవెల్లి సర్పంచ్ సువర్ణ, మల్లేశ్వరం సర్పంచ్ నాగరాజు, కొండూరు సర్పంచ్ గోపాల్, జటప్రోల్ సర్పంచ్ ఖాజా, యంగంపల్లి తండా సర్పంచ్ గోపినాయక్, లక్ష్మి, మార్కెట్ కమిటీ సభ్యులు రఫోయొద్దిన్, ఎంపీడీవో రామయ్య, ఎంపీవో భారత్‌కుమార్, వరదరామయ్య, వ్యవసాయ విస్తరణఅధికారి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- తెలకపల్లి:
తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో వ్యవసాయ రంగం లో నూతన మార్పులు తీసుకువచ్చి రైతుల అభివృద్ధికి దేశంలో మొద టి స్థానాన్ని ఇచ్చారని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని 9 రైతు వేదికలలో దాసుపల్లి, కారువంగా, ఆలేరు, గౌరారం, గడ్డంపల్లి, పెద్దూరు, లక్నరం, పెద్ద పల్లి, వట్టిపల్లి తదితర గ్రామాల్లో గ్రామ సర్పంచుల అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ కొమ్ముమధు, జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు హన్మంతరావు, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అవతరణ 2014 నుంచి నేటివరకు వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు రైతుల ఎదుగుదలకోసం సీఎం కేసీఆర్ రై తులకు రైతు బంధు, రైతు భీమా, సాగునీరు ప్రాజెక్టులు పూర్తిచేయడం, ఉచిత కరెంట్, విత్తనాలు, ఎరు వులు అందుబాటులో ఉంచడం, ధాన్యం కొనుగోలు, గిట్టుబాటు ధర, యంత్ర పరికరాలు వంటి విషయాలలో తెలంగాణ అభివృద్ధి సాధించామని, దీని వలన పంట సాగు విస్తీర్ణం ఘనంగా పెరిగిందన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం అందిస్తున్న సహకారాలను సద్వి నియం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము, సింగిల్ విండో చైర్మన్లు, తాసిల్దార్ కృష్ణయ్య, ఎంపీ డీవో భాస్కర్, ఎంఏవో, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ- తాడూరు
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో శనివారం భాగంగా మండలంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు రమేష్ తెలిపారు కార్యక్రమాలకు ప్రజప్రతినిధులు, గ్రామ రైతులు ర్యాలీగా రైతు వేదిక వరకు ఊరేగింపుగా వెళ్లినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా తాసిల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపీడీవో గంగమోహన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాధిం చుకున్న తర్వాత ప్రజలందరికీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాయని అన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మరియు అధికారులు, రైతులు పాల్గొన్నారు.



కందనూలులో..



తెల్కపల్లిలో..



తాడూరులో..



పెంట్లవెల్లిలో..



వంగూరులో..



పెద్దకొత్తపల్లిలో..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

- డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ - తిమ్మాజిపేట
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. తిమ్మాజిపేట ప్రతిరోజు ఉదయం 7నుంచి 11గంటల వరకు ఇంటింటికీ ఉపా ధ్యాయులు వెళ్లి 'మన ఊరు - మన బడి' ఇంగ్లిష్ మీడియం'పై అవగాహన కల్పిస్తూ, ప్రజాప్రతినిధుల సహకారంతో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఈవో గోవిందరాజులు సూచించారు. శనివారం బడిబాట కార్యక్రమంలో భా గంగా మండలంలోని మరికల్, ఇప్పలపల్లి, తిమ్మాజిపేట, గుమ్మకొండ వివిధ గ్రామాల్లో ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపా ధ్యా యులు మొదటిరోజూ నిర్వహించిన బడిబాట కార్యక్ర మంలో డీఈవో గోవిందరాజులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని అంగన్వాడీకేంద్రాల్లో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేస్తే విద్యార్థుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంగారు తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా అడుగు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం నానాటికీ పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేసేదిశగా ముందుకు సాగుతోందన్నారు. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు 'బడిబాట'కు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రైవేట్‌లోని వ్యతిరే కపరమైన అంశాలను ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ బడిబాటను విజయవంతంగా నిర్వహిం చాలని డీఈవో ఆదేశించారు. 'మనఊరు- మనబడి' 'ఇంగ్లిష్ మీడియం బోధన' వంటి అంశాల గురించి అవగాహన కల్పించాలన్నారు. నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వ పాఠశాలలే ముందంజలో ఉంటాయనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు 'బడిబాట' కార్యక్ర మాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. నాణ్యమైన విద్య ప్రధాన లక్ష్యాలుగా రోజువారీ కార్యక్రమాన్ని నిర్వహించలన్నారు. ఈ కార్యక్రమం నేటినుంచి 17 వరకు కొనసాగుతుందన్నారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులను చేస్తూ బడి బాటను విజయవంతంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాసులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామాల సర్పం చులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ - తిమ్మాజిపేట
చలో నాగర్ కర్నూల్ సీఎం కేసీఆర్ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను మండల కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రారంభించేందుకు జూన్ 6న నాగర్ కర్నూల్ పట్టణానికి వస్తున్నారు. ఏర్పాటు చేసిన బహిరంగ సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ డైరెక్టర్ హుస్సేనీ బెక్కెరి శివ, శేఖర్‌రెడ్డి, రాఘవచారి రమేష్‌నాయక్, చెన్నయ్య పార్టీ నాయకులు కార్యక ర్తలు తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్
తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన పలువురికి తెలంగాణ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి కల్వకుర్తి పట్టణంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఘనంగా సన్మానించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్, కానుగుల జంగయ్య, భాస్కర్ గౌడ్, మబ్బు సాయన్న, గోపాల్, దేవీలాల్, ఎల్లయ్య గౌడు, సుధాకర్, రామకృష్ణ తదితర తెలంగాణ ఉద్యమకారులకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పడకండి వెంకటేష్, చంద్రకాంత్, రమేష్, నిరంజన్ నాయక్, భీష్మ చారి తదితరులు ఉన్నారు.

సైకిల్ ఆరోగ్యానికి మంచి సాధన

- డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకట్‌దాస్

నవతెలంగాణ-కందనూలు
జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యా లయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ సైకిల్ దినోత్సవ ర్యాలీని డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. వెంకట్‌దాస్ ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా నేడు అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక అరోగ్య కేంద్రాలు, పల్లెదవాఖానలలో అవగాహన నిర్వహిస్తున్నామని, ప్రజలలో సైకిల్ వాడటంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని సైకిల్ శారీరక శ్రమను పెంచడం, క్యాన్సర్, మధుమేహం వంటి అసంక్రమిత వ్యాధులను తగ్గించడం వంటి ఆరోగ్యానికి పర్యావరణానికి అనేక ప్రయోజనా లకోసం డబ్ల్యూహెచ్వో సైక్లింగ్‌ను చురుకుగా ప్రోత్సహిస్తుందన్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవానికి అనుగుణంగా, డబ్ల్యూహెచ్వో సైక్లింగ్‌ను ప్రోత్సహిం చడానికి, రహదారి భద్రతను మెరుగు పరచడానికి ప్రజలు వారు నివసించే, పనిచేసే, ఆడుకునే ప్రదేశాల ఆరోగ్యం మరియు శ్రేయస్సును మెరుగు పరచడా నికి వివిధ చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా. కృష్ణమోహన్, ఎన్‌హెచ్‌ఎం డీపీ వో రేణయ్య, డా. నారాయణస్వామి, అసిస్టెంట్ మలేరియా అధికారి అర్.శ్రీనివాసులు, విద్యాసాగర్, పర్య వేక్షణా అధికారి విజయ్ కుమార్, సుకుమార్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.



అవినీతి నిరూపించకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా

- మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్దన్ రెడ్డి

నవ తెలంగాణ- కందనూలు
సకల జనులు ఉద్యమం నిర్వహించి బలిదానాలను చేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తీసుకువ చ్చానని ప్రకటించడం దారుణమని 9 సంవత్సరాల పాలనలో సంక్షేమ పథకాల ముసుగులో జరుగుతున్న అవినీతి అక్రమాలను నిరూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని లేదంటే రాజకీయాలనుంచి తప్పుకుంటానని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్దన్ రెడ్డి సవాల్ విసిరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కమిషన్ల కోసమే సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ను మార్చి ఒక్క మోటర్ అవసరం ఉన్న దగ్గర మూడు మోటార్లను ఏర్పాటు చేసి వారి నుంచి కమిషన్ల స్వాహా చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి ఉద్యోగాల ఊసే లేదని వైద్యరంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో కమిషన్ సభ్యులను సస్పెండ్ చేయడంతో పాటు వారిపై సమగ్ర విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అసమర్థతతో రైతుల నుంచి మిల్లర్లు తరుగు పేరుతో 10 నుంచి 12 కిలోల వరకు తీసుకుంటున్నారని మిల్లర్లు కూడా దొడ్డిదారిన ఇతర ప్రాంతాలకు బియ్యాన్ని సరఫరా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. కేఎల్ఐలోని 29వ ప్రాజెక్టులో డిస్ట్రిబ్యూటరీలకు 156 కోట్లు మంజూరు చేయగా ఎలాంటి పనులు చేయకుండానే 85 కోట్ల నిధులను స్వాహా చేశారని రైతులే కాలువలు తొవ్వుకొని పంటలకు నీరు అందించుకుం టున్నా రన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు తిమ్మాజీపేట పాండు, బాలా గౌడ్, లక్ష్మయ్య, నిజాముద్దీన్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM II ADDITIONAL CHIEF JDGE CITI CIVIL COURT AT: HYDERABAD.

M.V.O.P.No.686 OF 2021

BETWEEN:
Y.Padmamma. .....Petitioner

AND

Mohammed Ezas and Others. .....Respondents

To,
1. Mohammed Ezas, S/o.Md.Ismail,, Occ:Business, R/o. H.No.6-117/B, Gandi Nagar, Kalwakurthy, Kalwakurthy Mandal, Nagarkurnool Dist. (Owner of Lorry Bearin No.AP 29TA 2288}. R1

Please take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on **28-6-2023 at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDE OF COURT)

M/s.E.Madan Mohan Reddy,
Advocate
H.No.9-5-302/1
Rajireddy Nagra, Champa Pet,
Hyderabad.

వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

నవతెలంగాణ- ధరూరు

జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా కేఎస్ ఈవెంట్ హాల్లో జరిగిన నెమలి కంటి వివాహ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, కన్స్యూమర్ ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, వైస్ చైర్మన్ బాబర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హనుమంత్ నాయుడు హాజరై వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ.శ్రీను, కృష్ణ, ధర్మనాయుడు, బీఆర్ఎస్ నాయకులు నాగులు యాదవ్, జానకిరాములు, కమ్మరిరాము, శంకర్, సుధాకర్ వేణుగోపాల్, బి.శంకర్, రామకృష్ణ, గంటరమేష్, జగదీష్, వడ్డేకృష్ణ పాల్గొన్నారు.

చిత్ర పరిశ్రమలో నడిగడ్డ యువతరాణించాలి

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

ధరూరు: చిత్ర పరిశ్రమలలో నడిగడ్డ యువత రాణించాలని ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం కేటీదొడ్డి మండలంలోని ఉమిత్యాల గ్రామానికి చెందిన దర్శకుడు ఇటుకల రమేష్ రూపొందించిన పంచాయతీ లఘు చిత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివిధ రూపాల్లో ప్రజలకు అవగాహన కలిగించేలా చిత్రాలను తీస్తున్న రమేష్ ను ఆయన అభినందించారు. వివిధ కార్యక్రమాలు ప్రచారాల కంటే ప్రజలు ఎక్కువగా సినిమాల ద్వారా వచ్చే మంచి సందేశాలను గుర్తుపెట్టుకుంటారని చెప్పారు. ఇలాంటి లఘు చిత్రాల ద్వారా ప్రజలకు మంచి సందేశాన్ని ఇస్తాయని తెలిపారు. ఇకముందు మరెన్నో సందే శాత్మక చిత్రాలను నిర్మించాలని డైరెక్టర్ ఇటుకల రమేష్‌ను అభినందించారు. వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గౌడ్, జంబు రామన్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, అక్బర్ బాషా, రజనీకాంత్ పాల్గొన్నారు.



బడిబాట ప్రారంభం



నవ తెలంగాణ -ఊట్కూర్

రాష్ట్ర విద్యా శాఖ ఆదేశానుసారం మండల పరిధిలోని నిడుగుర్తిలో బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న బోధన విధానం, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మనఊరు- మనబడి ద్వారా పాఠశాలలో వచ్చిన ఆధునిక ఆహ్లాదకర మార్పుల గురించి తల్లిదండ్రులకు వివరంగా తెలియజేసి తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. మొదటిరోజూ 8మంది విద్యార్థులు పాఠశాలలో చేరడంపై సంతోషం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు లక్ష్మారెడ్డి, సీఆర్ భీమయ్య, ఉపాధ్యాయులు సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గట్టు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు భాగంగా శనివారం అంగన్వాడీ బడిబాట మాచర్ల, బలిగేర 1,2,3,4 సెంటర్‌లో ఏర్పాటుచేసి అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను బడిలో చేర్పిం చాలని ఇంటింటికీ ర్యాలీ ద్వారా లబ్ధిదారులకు ఐసీడీఎస్ సేవల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరవైజర్ వాసంతి అంగన్‌వాడీ టీచర్స్ లక్ష్మి, శోభ, కవిత పాల్గొన్నారు.

గట్టు: మండల కేంద్రంలో మండల విద్యాశాఖ కొండారెడ్డి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించాలని ఎంఈవో కోరారు. విద్యార్థినీ, విద్యార్థులు ఇష్టంతో చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని, ఆ దిశగా ఆంగ్ల మాధ్యమంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠ శాలలకు దీటుగా అన్ని వసతులతో నాణ్యమైన విద్య అందించేందుకు బడి- బాట కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కాంప్లెక్స్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ర్యాలీ

మండల పరిధిలోని కొత్తపల్లిలోని అంగన్వాడీ సెంటర్ పిల్లల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ బాట సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలామృతం గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఇంద్ర, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండలంలోని బైరాపురంలో బడిబాట కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, అంజిరెడ్డి, వ్యవసాయ అధికారులు సుబ్బారెడ్డి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు



నవ తెలంగాణ -నర్వ

ప్రభుత్వ ప్రాథమికపాఠశాలనుంచి గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలు రాసిన వారిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థిని పెద్దింటి గాయత్రి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి గాయత్రికి పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మల్లేష్ మాట్లాడుతూ ప్రవేశ పరీక్షలో మంచి మార్కులు తెచ్చుకున్న గాయత్రి మరికల్ గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

కల్లబొల్లి మాటలకు మోసపోవద్దు

• ఎమ్మెల్యే అబ్రహం

నవతెలంగాణ -ఉండవల్లి

కాంగ్రెస్, బీజేపీ ఇతర చిన్న పార్టీలు నాయకులు గ్రామాల్లో చాలా తిరుగుతున్నారని కల్లబొల్లి మాటలకు మోసపోవద్దని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శనివారం మండల పరిధిలోని బైరాపురంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కోటి 50 లక్షలతో బ్రిడ్జి పనులు, రూ.13 లక్షలతో సీసీరోడ్డు పనులకు ప్రారంభించేందుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి రైతు ప్రభుత్వం అందిస్తున్న సహకారాలను సద్వినియంచేసుకొని మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైనా మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీ సమీపంలో దడవాయి నరసింహులు నూతన గృహప్రవేశం శనివారం ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ హాజరై ఇంటి యజమాని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీసీ కాలనీ చెందిన పెద్దదర్శిల్లి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే ఆపరేషన్ చేయించుకున్నారు. రెండురోజుల క్రితం డిశ్చార్జ్ అయ్యారు. వారి ఇంటికివెళ్లి ఆరోగ్యక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కమ్మరిరాము, వీరేష్, వడ్డేకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోటకొండ మండలం ఏర్పాటుతోనే నిజమైన సంబరాలు

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

అన్ని అర్హతలు ఉన్న కోటకొండ గ్రామాన్ని మండలం ఏర్పాటుతోనే మాకు నిజమైన సంబరా లని బీజేపీ రాష్ట్ర నాయకులు కెంచె శ్రీనివాస్, సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు కాశీనాథ్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బలరాం అన్నారు. మే10 నుండి ప్రారం భించిన రిలే దీక్షలు శనివారానికి 25 రోజులు అయినా స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి స్పందించకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షలకు నాయీ బ్రాహ్మణ సంగం నేత సుభాష్ అధ్యక్షత వహించారు. కోటకొండ చుట్టూ ఉన్న పది గ్రామాలకు కోటకొండ మండలం ఏర్పాటుతోనే నిజమైన తెలంగాణ సంబరాలు అందుతాయని వెల్లడించారు. ఉత్సవాలు కాదని ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ లక్ష్మి మండల సాధన సమితి కో -కన్వీనర్లు యా దగిరి, చెన్నప్ప యాదవ్, సాకా ప్రవీణ్, ఎడ్ల రాజు, గుండెగారి దస్తప్ప,అభంగాపూర్ గ్రామ ఉప సర్పంచ్ బలరాం, వనవాసి పరిషత్తు నాయకులు రమేష్, సీపీఎంఎల్ ప్రజాపంథా గ్రామ కార్యదర్శి ఎదిరింటి నరసింహ, పీవైఎల్ నాయకులు సలీం, యూనివర్సిటీ నాయకులు జి. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రైతు దినోత్సవం

• పథకాలపై రైతులకు అవగాహన
• సాధించిన విజయాలపై చర్చ

నవ తెలంగాణ -నర్వ

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు 2016 నుంచి 2023 వ రకు జిల్లాలో వ్యవసాయ రంగంలో జరిగిన అభివృద్ధి, రైతులకు ప్రభుత్వం పథకాలు, సాగు, రుణమాఫీ, 24గంటల ఉచితవిద్యుత్, రైతుబంధు, బీమా పథకాల ద్వారా ఆర్థికంగా సా ధించిన విజయాలపై రైతులకు వివరించారు. ముందుగా రైతు వేదిక నుంచి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వ లన,జాతీయ గీతాలపన తర్వాత పలువురు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతి సందేశాన్ని రైతులకు వివరించారు. రైతులతో ముచ్చటించి సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతుబంధు అధ్యక్షులు, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

ఉండవల్లి: మండలంలోని కొరిపాడులో రైతు వేదికల్లో శనివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, స్పెషల్ అధికారి ప్రశాంతి, ఎమ్మెల్యే అబ్రహం హాజరైయ్యారు. అనంతరం గ్రామస్తులు ఉన్నతాధికారులను పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ.. రైతుసంక్షేమ పథకాలు, రైతు బంధు, రైతుబీమా దేశానికే ఆదర్శంగా నిలిచా యన్నారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ.. రైతుబంధు రైతు బీమా తీసుకున్న కుటుంబాలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ అధికారి ప్రశాంతి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతి రైతు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. పంట పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సాగునీటి వసతులు ఉచిత కరెంటు తదితర సంక్షేమ పథకాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీ టీసీ మమత రఘురెడ్డి, ఎంపీపీ అశోక్‌రెడ్డి, ఆయా మండల శాఖ అధికారులు, రైతు సం ఘం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కృష్ణ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని రైతువేదికలల్లో ఘనంగా రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ముడుమల్, గుడె బాల్లూర్, హిందూపూర్, కున్సి, మరియు చేగుంట రైతు వేదికలో సంబంధిత జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు కో-ఆర్డినేటర్లు, రైతుబంధు కో-ఆర్డినేటర్లు మరియు సభ్యులు, ప్రోగ్రెసివ్ ఫార్మర్స్, పబ్లిక్ లీడర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఉత్సవాలు ఉదయం ర్యాలీల రూపంలో రైతు వేదికకు రైతు లు చేరుకున్నారు. తదనంతరం జాతీయ గీతాలాపన వ్యవసాయ శాఖ మంత్రి ఇచ్చిన సందేశాన్ని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ కృష్ణ రైతు వేదికలోచదివి రైతులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఏఈఓలు మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలైన రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు, పంట రుణమాఫీ అంశాల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : మండలంలోని చేనుగోనిపల్లెలో రైతువేదికల్లో శనివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవ సంబరాల్లో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, వైస్ చైర్మన్ బాబర్, గ్రామ సర్పంచ్ గురం అనంతమ్మ ఎంపీటీసీ సరోజమ్మ, ఉప సర్పంచ్ కురుమన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ.. ఈ తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో సాధించిన సంక్షేమ పథకాల గురించి రైతులకు వివరించారు. రైతులకు మున్సిపల్ చైర్మన్, గ్రామ సర్పంచ్ పూలమాల శాలువాతో సన్మానించారు. అదేవిధంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండోరోజూ రైతుసంబరాలు మండల పరిధిలోని మార్లబీడు, ర్యాలంపాడు, ఓబులోనిపల్లి, గ్రామాల క్లస్టర్‌కు సంబంధిం చిన మార్లబీడులో వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఎద్దుల బండ్లు, ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. అదేవిధంగా కేటీదొడ్డి మండలంలోని చింతలకుంటలో రైతు వేదికల్లో శనివారం తెలంగాణ రాష్ట్ర అవతర ణ దశాబ్ది ఉత్సవాలలో జెడ్పీటీసీ రాజశేఖర్, గ్రామ సర్పంచ్ సువర్ణమ్మా ఎంపీటీసీ గోవింద్‌రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మమ్మ గారు, డైరెక్టర్ సింగిల్విన్ డైరెక్టర్ రఘుకుమార్ శెట్టి హాజరైయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కే.రాజశేఖర్ మాట్లాడుతూ.. తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో సాధించిన పథకాలు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను, వార్డ్‌మెంబెర్ సవరన్నా, రవి, అగ్రికల్చర్ మేడం ఉషారాణి, పంచాయతీ సెక్రటరీ రియాజ్, నాయకులు సూరి, తాసిల్దార్ రమేష్, బీఆర్ఎస్ నాయకులు సల్వా రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, మర్లబీడు, ర్యాలంపాడు, ఒబులోని పల్లి గ్రామాల సర్పంచ్లు శ్రీరాములు, గ్రామపంచాయతీ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి మహాలక్ష్మి, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.



ఉండవల్లిలో..

గట్టు: మండలం చాగదోన, మాచర్ల, బలిగేరా, గట్టు తదితర గ్రామాల్లోని శనివారం ఏర్పాటుచేసిన రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ సందర్భంగా రైతుదినోత్సవ వేడుకల్లో భా గంగా ఎద్దుల బండ్ల ర్యాలీని ఎంపీపీ, జెడ్పీటీసీ ప్రారంభించారు. గ్రామ ఉత్తమ రైతులకు ఎంపీపీ గ్రామ సర్పంచ్‌లకు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రైతులతో కలిసి విందుభోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ముందుచూపుతో సాధించిన విజయమన్నారు. రైతుబంధు రైతుల పెట్టుబడి బాధలు తీర్చిందన్నారు. 24 గంటల ఉచిత కరంటు రైతులకు భరోసానిచ్చిందన్నారు. ఉచిత కరంట్ విజయవంతంగా అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. రూ.65 వేల కోట్లు రైతు బంధు కింద జమ చేసిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం రైతుబీమా కింద లక్షమంది రైతుకుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం కేసీఆర్ ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంజమ్మ, ఎంపీటీసీ ఎస్ మౌనిక, అంతంపల్లి సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు వేమారెడ్డి, మాజీ ఎంపీటీసీ బుడ్డప్ప, మాజీ సర్పంచ్ శంకరన్న, బీఆర్ఎస్ నాయకులు శివప్ప, సునందు, పర మేష్, బాబు, జయరాం గౌడ్, కురువ నరసింహులు, రాంరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, భాస్కర్, సుదర్శన్, ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శులు కృష్ణగౌడ్, రవీందర్‌గౌడ్, కిరణ్‌కుమార్‌రెడ్డి, వెటర్నరీ డాక్టర్స్ కనకరాజు, పృథ్వీరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోస్గి

గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయడంతో పాటు, వారి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు దినోత్సవ సందర్భంగా మం డలంలోని హన్మన్‌పల్లిలో శనివారం రైతు వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరికీ తెలం గాణ రాష్ట్ర రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం సాధిం చుకున్న తర్వాత ప్రజలందరికీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ మధుకర్‌రావు, వైస్ ఎంపీపీ సాయిలు, పీఏసీఎస్ చైర్మన్ భీమిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలో శనివారం పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని, వెటర్నరీ కార్యాలయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎన్ని పశువులకు చికిత్సలు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అధికారులు సమయపాలన పాటించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. పశువులకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో పెట్టాలని సూచిం చారు. అలాగే జిల్లా పరిషత్ కార్యాలయాన్ని, మత్స్యశాఖ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యాలయంలో గైర్ హాజరైన వారి వివరాలను, కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - ధరూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండ లంలోని రైతు వేదికల్లో ఘనంగా రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. రైతు దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యేకి మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రైతు దినోత్సవాల్లో భాగంగా ఎద్దుల బండ్ల ర్యాలీను ఎమ్మెల్యే ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశానికి వెన్నె ముక రైతన్న కేసీఆర్ కలలుగన్న రైతు రాజు త్వరలోనే సాధ్యమవుతుందని తెలిపారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతు వేదిక వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ నెల 12న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది దినోత్సవ సందర్భంగా రైతు దినోత్సవ సంబరాలు గ్రామ గ్రామాన రైతులతో కలిసి ప్రతి గ్రామంలో పండగ వాతావరణం నెలకొ ల్పిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ, మా ర్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీ నజూమన్నీసాబేగం, జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ పద్మమ్మ, మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, డీఆర్ శ్రీధర్, జాకీర్, సుధాకర్‌రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అండగా ప్రభుత్వం

• కలెక్టర్ కోయ శ్రీహర్ష

నవ తెలంగాణ -ఊట్కూర్

రైతు సంక్షేమం దిశగా పటిష్ట చర్యలు తీసుకొని, ప్రతి దశలో రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం మండల పరిధిలోని పగిడిమర్రి క్లస్టర్ పరిధిలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవా లో భాగంగా రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పగిడిమర్రిలో రైతు వేదిక, పల్లె దవాఖాన ఆయుష్మాన్ భారత్ వెల్నెస్ సెంటర్‌ను వారు ప్రారంభించారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరిస్తూ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రభుత్వం అందించిన సందేశాన్ని రైతులకు చదివి వినిపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాలుగా రైతుల అభ్యున్నతి కోసం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలు, దాని వల్ల కలిగిన లబ్ధిని రైతులకు గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఆయిల్ పామ్ సాగు కోసం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వివరించేందుకు రైతులతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు, వ్యవసాయ యాంత్రీకరణ, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ , చెరువుల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని అన్నారు. మార్చి చివరి నాటికి యాసంగి కోతలు జరిపేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ గ్రామాన దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగా పగిడిమర్రి క్లస్టర్ పరిధిలోని వల్లంపల్లి వెంకటాపూర్ పల్లె కుంట గ్రామాల క్లస్టర్ పగిడిమర్రి రైతు వేదికలో జరుగుతున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో వ్యవసాయాన్ని పండగలా చేస్తున్నారన్నారు. జిల్లాలో మూడు మున్సిపాలిటీ లు తీసుకువచ్చామన్నారు. అలాగే మోడల్ స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. మక్తల్‌కు మూడువేల ఇండ్లు వచ్చాయని, 150 పడకల ఆస్పత్రిని మంజూరు చేశారని తెలిపారు. ఊట్కూర్‌కు పాలమూర్ -రంగారెడ్డి ప్రాజెక్ట్ నుంచి నీళ్లు తీసుకోవస్తాం, పగిడిమర్రిలో 4650 రైతులు పంటలు పండిస్తున్నారన్నారు. మనఊరు- మనబడి కింద అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమచారి, జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ రామ్ మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, ఎంపీడీవో కలప్ప, జెడ్పీటీసీ అశోక్ కుమార్‌గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచ్ సులోచానమ్మ, వ్యవసాయ విస్తరణ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





కృష్ణలో..



ధరూర్‌లో..



నర్వలో..



గట్టులో..



కోస్గిలో..

ఘనంగా హరీశ్‌రావు జన్మదినం



నవ తెలంగాణ -నర్వ

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖలమాత్యులు తన్నీరు హరీష్‌రావు 51వ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో యువనాయకులు జనార్ధన్, రామన్‌గౌడ్, విజయ్, పాండు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులతో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ.. పదువులకే వన్నె తెచ్చేలా పని చేసే నాయకులు, ఆపద అని తలపు తట్టగానే అండగా నిలబడే పెద్దమనుసు కలిగిన ప్రజానాయకుడు హరీష్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నాగిరెడ్డి, అరవింద్‌రెడ్డి, శేఖర్ యాదవ్, అజిత్ సింహరెడ్డి, సత్యన్న, శేఖర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, అనిల్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలి డబ్బులు వెంటనే ఇవ్వాలి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలకు 10 వారాలు గడిచిన కూలి డబ్బులు అందడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. దామరగిద్ద మండలం లోకుర్తి, పిడ్డెంపల్లి గ్రామాలలో ఉపాధి పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామి చట్టంలో వారం వారం కూలీలకు డబ్బులు ఇవ్వాలని ఉన్న ప్రభుత్వం డబ్బులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నెలలు గడిచిన కూలీలకు డబ్బులు రాకపోవడంతో ఉపాధి పనులకు రావడానికి కూలీలు ఆసక్తి చూపడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి నిధులు తగ్గించడంతో కూలీలకు సకాలంలో డబ్బులు అందడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని న్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉపాధి హామీ చట్టానికి రెండు లక్షల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కూలీలకు పనిముట్లు టెంట్లు, మెడికల్ కిట్లు, మంచినీళ్ల అందివ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు బాల్ రాజు, మహేష్,రాజు,సంజీవ్, మొగులప్ప,దేవేందర్, కిష్టప్ప,వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

